క్లుప్తంగా

మంత్రికి శుభాకాంక్షలు



మంత్రి శ్రీహరితో అసోసియేషన్ బాధ్యులు

ఖమ్మం మామిళ్లగూడెం: ఖమ్మం జిల్లా ఇన్ చార్జి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముదిరాజ్‌కు మంత్రి పదవి వరించిన సందర్భంగా ఆదివారం తెలంగాణ ముదిరాజ్ ప్రభుత్వ ఉద్యోగుల అసోసియేషన్ బాధ్యులు హైదరాబాద్‌లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

అభినందన

ఖమ్మం మామిళ్లగూడెం: చెన్నై ఐఐటీలో సీటు సాధించిన సామాజిక ఉద్యమ నేత లింగాల రవికుమార్ కుమారుడు లింగాల ఆదర్శ్‌ను ఆదివారం రాష్ట్ర వేర్ హౌసింగ్ గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు అభినందించారు.

ఆర్థిక సాయం

ఖమ్మం మామిళ్లగూడెం: ఖమ్మం జిల్లా అభ్యుదయ పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యాన ఖమ్మంకు చెందిన వుదారి వేణుమాదవ్ మృతికి సంతాపం ప్రకటిస్తూ ఆయన సతీమణి ఉదారి జయంతికి ఆదివారం రూ.5వేల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు జల్లా వెంకటేశ్వర్లు,రాష్ట్ర మహిళా సంఘం అధ్యక్షురాలు కొండా పద్మ మాట్లాడుతూ సంఘ పటిష్టతకు, అభివృద్ధికి మనందరం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు అనాసి రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శి గజేంద్రుల నాగేశ్వరరావు, సభ్యులు ఉదారి మధుబాబు, రచ్చ రామారావు, మేక రమాదేవి, ఉదారి పావని, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ అంతరాయం

ఖమ్మంరూరల్: మండలంలోని గుదిమళ్ల వ్యవసాయ ఫీడర్ న్యూలక్ష్మీపురం 33బై 11కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ లైన్లలో మరమ్మత్తుల కారణంగా సోమవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏదులాపురం సబ్‌స్టేషన్ ఏఈ ప్రభాకర్‌రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. దీంతో వెంకటగిరి పంచాయతీ పరిధిలోని కాలనీలకు విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని కోరారు.

రూ.1.10లక్షలతో రచ్చబండ నిర్మాణం



రచ్చబండ వద్ద గ్రామస్తులు

నేలకొండపల్లి: మండలంలోని మంగాపురంతండాలో గతంలో ఉన్న రచ్చబండ శిథిలావస్థకు చేరడంతో ఉద్యోగుల సమక్షంలో నూతనంగా రచ్చబండ నిర్మాణం చేపట్టేందుకు శ్రీకారం చుట్టారు. గ్రామంలోని ఉద్యోగుల సమష్టి కృషితో రూ.1.10లక్షల వ్యయంతో మర్రిచెట్టు గద్దె (రచ్చబండ)ను నిర్మించారు. దీనిని ఆదివారం టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు తేజావత్ గోవిందరావు ప్రారంభించి మాట్లాడారు. గ్రామాభివృద్ధికి అడిషనల్ డీసీపీ రామదాసు తేజ, ఏ.డీ.వెంకటేశ్వర్లు, గాంధీ, రమణ, సక్రియనాయక్, లక్ష్మా, కోట్యా తదితరులు సహకరించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోటేశ్వరరావు, నాగేశ్వరరావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	భైరవం
సాయిరాం	తొలిప్రేమ
ఆదిత్య	డ్రాగన్
శ్రీనివాస	థగ్‌లైఫ్

- ఖమ్మంగాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	24	బచ్చలికూర	4
వంకాయ	20		20
బెండకాయ	26	పాలకూర	3
పచ్చిమిర్చి	32		20
కాకర	56	చుక్కకూర	3
బీర	36		20
దొండ	16	తోటకూర	4
పొట్లకాయ	40		20
చిక్కుడు	70	గోంగూర	4
గోరుచిక్కుడు	46		20
క్యాబేజీ	20	మెంతికూర	3
క్యాలీఫ్లవర్	40		20
ఆలుగడ్డ	26	కొత్తిమీర	1
చామగడ్డ	38		40
క్యారెట్	46	పుదీన	1
క్యాప్సికం	70		20
బీట్‌రూట్	40	-ఖమ్మం వ్యవసాయం	

పురపాలన అస్తవ్యస్తం..



కేఎంసీలో ఆగని అక్రమ నియామకాలు..

- కనీస నిబంధనలు పాటించని అధికారులు
- అర్హతలు లేకున్నా ఉద్యోగులుగా అవకాశం
- తాజాగా ఓ వ్యక్తికి జవాన్‌గా బాధ్యతలు

ఖమ్మంమయూరిసెంటర్: దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దుకోవాలన్న చందంగా ఖమ్మం నగర పాలక సంస్థలో కొందరి అధికారులు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వీరి పబ్బం గడుపుకునేందుకు కేఎంసీలో అక్రమ నియామకాలకు తెరలేపినట్లు కొన్ని నెలలుగా కేఎంసీలో బహిరంగంగానే చర్చ జరుగుతుంది. డ్రైవర్ల నుంచి బిల్లు కలెక్టర్లు, స్వీపర్లు, డీఆర్‌ఎఫ్ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు, జవాన్ల వరకు అక్రమ నియామకాలు చేపడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. తాజాగా శానిటేషన్ విభాగంలో ఎలాంటి అర్హత లేని వ్యక్తిని మేయర్, కమిషనర్‌లకు తెలియకుండానే నియమించి, విధులకు పంపించినట్లు తెలిసింది. దీనిలో శానిటేషన్ విభాగంలో కీలకమైన అధికారితో పాటు మరో ఉన్నతాధికారి పాత్ర ఉందనే వాదనలు కేఎంసీలో వినిపిస్తున్నాయి.

మారని తీరు..

గత ప్రభుత్వ హయాంలో అక్రమ నియామకాలు జరిగాయనే ఆరోపణలపై విజిలెన్స్ విచారణ జరుగుతుండగానే మరోసారి కేఎంసీలో అవే ఆరోపణలు వినిపిస్తుండడం గమనార్హం. ఒక పక్క గతంలో ఇక్కడ పని చేసిన అధికారులపై విచారణ జరుగుతుండగానే.. తాజాగా పని చేస్తున్న అధికారులు సైతం దానికి మించి అక్రమాలకు తెరలేపారన్న విమర్శలు ఉన్నాయి. ఖమ్మం నగర పాలక సంస్థను గాడిన పెట్టేందుకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాలతో మేయర్ పునుకొల్లు నీరజ, కమిషనర్ అభిషేక్ అగస్త్య చర్యలు చేపడుతుంటే.. ఒకరిద్దరు అధికారులు మాత్రం పలు అంశాలను తమకు అనుకూలంగా మార్చుకుని ఈ నియామకాలకు తెరలేపినట్లు తెలుస్తోంది.

అనుమతులు లేకుండానే..

అధికారులు తమకు అనుకూలమైన వ్యక్తులను నియమించుకునేందుకు కనీస నిబంధనలు పాటించకుండా నియామకాలకు తెరలేపుతున్నట్లు తెలుస్తోంది. తాము నియమించాలనుకున్న వ్యక్తులను ముందుగానే కార్యాలయంలో, డివిజన్లలో తిప్పుతూ అందరు పరిచయం అయ్యేలా చేస్తున్నారని, రోజులు గడిచిన తర్వాత వారి పేర్లను కార్యాలయంలో నమోదు చేసేందుకు చర్యలకు ఉపక్రమిస్తున్నట్లు సమాచారం. ఇటీవల వీరంతా ఎప్పటి నుంచో కార్యాలయంలో, డివిజన్లలో పని చేస్తున్నట్లుగా చూపించి, వీరి పేర్లపై వేతనాలు మంజూరు చేసేలా కాంట్రాక్టర్ల ద్వారా ఫైళ్లను పెట్టినట్లుగా చర్చ జరుగుతుంది. ఇలానే అక్రమంగా డ్రైవర్లను నియమించేందుకు కొందరు ప్రయత్నించినట్లు తెలిసింది. మేయర్, కమిషనర్ అనుమతులు లేకుండానే అక్రమ నియామకాలు చేపడుతున్నట్లు తెలుస్తోంది.

బంధు ప్రీతి తోడుగా..

నగరంలో ఉపాధి దొరక్కా నిరుద్యోగ యువత తీవ్ర ఇబ్బందులు పడుతుంటే.. కేఎంసీలో మాత్రం ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు నుంచి ముగ్గురు, నలుగురికి ఉపాధి చూపిస్తూ అధికారులు తమ బంధు ప్రీతి చూపిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. ఇటీవల కాలంలో పలు విభాగాల్లో అధికారులు చేపట్టిన నియామకాలను పరిశీలిస్తే వారి బంధు ప్రీతి కనిపిస్తుందని బహిరంగంగానే చెప్పుకుంటున్నారు. అధికారులకు కావాల్సింది ముట్టజెప్పితే చాలు.. కుటుంబంలో ఎంత మందికైనా ఉద్యోగం చూపిస్తారని, అర్హులైన వారు ఉద్యోగం అడిగితే మాత్రం ఖాళీలు లేవని చెబుతున్నారనే విమర్శలు వస్తున్నాయి. తాజాగా జవాన్‌గా నియమించిన వ్యక్తి సైతం కేఎంసీలో రెవెన్యూ విభాగంలో పని చేసే ఓ ఉద్యోగి కుమారుడేనని చర్చించుకుంటున్నారు. మెప్మా, ఆఫీస్‌మెయింటెనెన్స్, డీఆర్‌ఎఫ్, డ్రైవర్లు ఇలా పలు విభాగాల్లో ఒకే కుటుంబానికి చెందిన వ్యక్తులే విధులు నిర్వర్తిస్తున్నారని, అధికారులు విచారిస్తే ఈ విషయాలన్ని వెలుగులోకి వస్తాయని తెలుస్తోంది.

చర్యలు తీసుకుంటాం..



జవాన్ నియామకం జరిగినట్లు నా దృష్టికి వచ్చింది. కొత్తగా పారిశుద్ధ్య సిబ్బంది, జవాన్ల నియామకం చేసేందుకు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదు. కొత్తగా జవాన్‌ను నియామకంపై విచారణ చేసి చర్యలు తీసుకుంటాం. అక్రమ నియామకాలు చేపడితే కఠినంగా వ్యవహరిస్తాం.

– పునుకొల్లు నీరజ, మేయర్

ప్రజల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులే..



మాట్లాడుతున్న బాగం హేమంతరావు

రఘునాథపాలెం: పదవులు ఉన్నా లేకపోయినా ప్రజల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులేనని సీపీఐ జాతీయ సమితి సభ్యుడు బాగం హేమంతరావు పేర్కొన్నారు. మండలంలోని వి.వెంకటాయపాలెం గ్రామంలో ఆదివారం సీపీఐ రఘునాథపాలెం మండల 3వ మహాసభను నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ పతాకాన్ని సీపీఐ ఖమ్మం నియోజకవర్గ కార్యదర్శి ఎస్‌కె. జానీమియా ఆవిష్కరించాక అమరవీరుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ.. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం మతరాజకీయాలకు తెరలేపిందని, కార్మిక హక్కులను కాలరాస్తూ నాలుగు లేబర్ కోడ్ చట్టాలను తీసుకొచ్చి కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తోందన్నారు. వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రలు జరుగుతున్నాయని, ఉపాధి హామీ పథకానికి నిధులు కత్తిరిస్తూ పేదల అవకాశాలను తగ్గించిందన్నారు. కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను కట్టబెట్టుతోందని, యువతకు ఉపాధి అవకాశాల కల్పనలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయాన ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. సీపీఐ సహాయ కార్యదర్శి దండి సురేష్ మాట్లాడుతూ.. పేదల సమస్యల పరిష్కారానికి సీపీఐ అహర్నిశలు పోరాడుతోందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, జిల్లా నేతలు తాటి వెంకటేశ్వరావు, పగడాల మల్లేష్, మండల కార్యదర్శి శాఖమూరి శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి బాగం ప్రసాద్, వన్‌టౌన్ కార్యదర్శి వరదా నర్సింహారావు, ధరవత్ మాంగిత్యా, రావెళ్ల సురేష్, మండలి గురవయ్య, గరిడి రాంబాబు, వాసు, శాఖమూరి సుధాకర్, శంకర్, చీనా, గాడిచర్ల వసత్యనారాయణ, పావురాల రాముడు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అ'పూర్వ' సమ్మేళనాలు..

- 40 ఏళ్ల తర్వాత..



సమ్మేళనంలో ముప్పికుంట్ల పూర్వ విద్యార్థులు

ఖమ్మం సహకారనగర్: బోనకల్ మండలం ముష్టికుంట్ల జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో పదో తరగతికి చెందిన (1985–86 బ్యాచ్) విద్యార్థులు నగరంలోని ఓ హోటల్‌లో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా నాటి స్మృతులను నెమరవేసుకుని ఆటలు ఆడి సందడి చేశారు. వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన వారంతా కుటుంబసమేతంగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బొడ్డుపల్లి వేణు, శివ నారాయణ, కాంతారావు, సాంబశివరావు, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

- 20 ఏళ్ల తర్వాత..



సమ్మేళనంలో వేపకుంట్ల పూర్వ విద్యార్థులు

రఘునాథపాలెం: మండలంలోని వేపకుంట్ల జెడ్పీహెచ్‌ఎస్ హైస్కూల్‌లో పదో తరగతికి చెందిన (2005–2006 బ్యాచ్) పూర్వ విద్యార్థుల ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 20 ఏళ్ల తర్వాత ఒకే వేదికపై కలుసుకుని తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఆనందం గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఎం.సురేష్‌బాబు, కృష్ణ, నరేష్, రామారావు, సైదులు, వినోద్, మహేష్, రాజా, స్వాతి, విజయలక్ష్మి, విజయకుమారి, అలివేలు, రజిని, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

బోనమెత్తిన మర్రిగూడెం



మండలంలోని మర్రిగూడెంలో ఇటీవల శ్రీ అభయాంజనేయస్వామి, ముత్యాలమ్మతల్లి, బొడ్రాయి ప్రతిష్ఠ చేయగా ఆదివారం 16 రోజుల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలు ఎత్తుకొని మేళతాళాలతో నృత్యాలు చేస్తూ ఆలయాల వద్దకు చేరుకొని నైవేద్యాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. దీంతో గ్రామంలో పండుగ వాతావరణంతో పాటు ఆధ్యాత్మికత శోభ సంతరించుకుంది. – కామేపల్లి

యువతను మత్తు నుంచి విముక్తి చేయాలి



నినాదాలు చేస్తున్న నాయకులు

రఘునాథపాలెం: డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాల నుంచి యువతను కాపాడేందుకు ఉద్యమించాల్సిన అవసరం ఉందని ప్రగతిశీల యువజన సంఘం (పీవైఎల్) నేతలు అభిప్రాయపడ్డారు. మండలంలోని పెద్దర్లపూడి గ్రామంలో ఆదివారం సీహెచ్.ధరణ్, మాలోత్ బాలు, జె.భరత్ అధ్యక్షతన ఖమ్మం డివిజన్‌కు చెందిన పీవైఎల్ జనరల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీవైఎల్ జిల్లా మాజీ కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు యువతకు ఇచ్చిన హామీలను ప్రశ్నించకుండా డ్రగ్స్, బెట్టింగ్ వంటి మార్గాల్లో నెట్టివేస్తున్నాయని, వేలాది మంది యువకులు ఉపాధి లేక రోడ్డెక్కి మానసికంగా కుంగిపోతున్నా.. పట్టించుకోవడం లేదని విమర్శించారు. దేశ ఖనిజ సంపదను కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పే చర్యలను యువత ఎదుర్కోవాలన్నారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ప్రేమ్‌సింగ్, రాకేష్‌లు మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. డిగ్రీ పట్టభద్రులు ఉద్యోగాల లేమితో మత్తు పదార్థాలకు బానిసలవుతున్న పరిస్థితిపై ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ డివిజన్ కార్యదర్శి టి.ఝాన్సీ మాట్లాడుతూ.. మహిళలపై అఘాయిత్యాలు పెరుగుతున్నా.. పాలకులు వాటిని అరికట్టడంలో విఫలమయ్యారని విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి యువత ఉద్యమం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీఓ డబ్ల్యూ జిల్లా కార్యదర్శి ఆవుల మంగతాయి, పీవైఎల్ జిల్లా సహాయ కార్యదర్శి జె.భరత్, సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ మండల కార్యదర్శి కె.లక్ష్మణ్, నాయకులు ధరణ్, కనకరాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎం భట్టి జన్మదిన వేడుకలు



ఖమ్మంమయూరిసెంటర్: పార్టీ జిల్లా కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నేతలు

తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పుట్టిన రోజు వేడుకలకు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌లు కట్ చేసి, స్వీట్లు పంచారు. అనంతరం వృద్ధులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ, అన్నదానం, తలసేమియా చిన్నారులకు రక్తదానం, పుస్తకాల పంపిణీ వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

– సాక్షి నెట్‌వర్క్

పుస్తకాల పంపిణీ..



పుస్తకాలు అందిస్తున్న కార్పొరేటర్ శరత్‌కుమార్

ఖమ్మం మామిళ్లగూడెం: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పుట్టినరోజు సందర్భంగా కార్పొరేటర్, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి శరత్‌కుమార్ ఆధ్వర్యాన నగరంలోని 50వ డివిజన్ చెరువు కట్ట ఏరియా ప్రాంతంలో విద్యార్థులకు రాత పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కార్పొరేటర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం స్థాపనే లక్ష్యంగా అహర్నిశలు శ్రమిస్తున్న నాయకుడు భట్టి విక్రమార్క అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో 50వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బిరెడ్డి రమేష్, మైనారిటీ నాయకులు కాసీం, పెరబోయిన సాయి, రొయ్యల మురళి, యూత్ కాంగ్రెస్ నాయకులు సాయి, రూపక్, రవీందర్, సంజయ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి హామీని నెరవేరుస్తున్నాం..



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య

కామేపల్లి: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నట్లు ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. ఆదివారం ముచ్చర్లలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఇందిరమ్మ గృహ నిర్మాణదారులకు నిర్వహించిన ప్రత్యేక అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ప్రతీ పేదవాడికి ఇల్లు కట్టించే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని, రాష్ట్ర ప్రజలంతా ప్రభుత్వానికి అండగా నిలిచి రానున్న ఎన్నికల్లోనూ పార్టీని ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ, రైతుల సంక్షేమ కమిషన్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గింజల నరసింహారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు పుచ్చకాయల వీరభద్రం, ధనియాకుల హన్మంతరావు, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబుయాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోత్ బాలసింగ్, దమ్మాలపాటి సత్యనారాయణ, మాలోత్ సరిరాం నాయక్ పాల్గొన్నారు.

డిగ్రీ అడ్మిషన్ల మూడో దశ ప్రారంభం

నేలకొండపల్లి: ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో అడ్మిషన్ల మూడో దశ(దోస్త్ ప్రక్రియ) ప్రారంభమైనట్లు నేలకొండపల్లి కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి తెలిపారు. ఆదివారం విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. మోడల్ కాలేజీ పదెకరాల స్థలంలో విశాలమైన భవనాలు, అనుభవం కలిగిన అధ్యాపకులతో పాటు రూ.5 కోట్లతో ఆధునిక సౌకర్యాలతో నిర్మించిన బాలుర, బాలికల హాస్టల్ వసతి గృహాల సదుపాయం ఉన్నట్లు చెప్పారు. ఈనెల 19 వరకు దోస్త్ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

'రైతు నేస్తం'లో చురుగ్గా పాల్గొనండి

రఘునాథపాలెం: రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్న '1031 రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్' కార్యక్రమంలో ప్రతి గ్రామంలోని రైతులు చురుగ్గా పాల్గొనాలని మండల వ్యవసాయ అధికారి కర్షాటి ఉమామహేశ్వర్‌రెడ్డి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. నేడు(సోమవారం) మధ్యాహ్నం 4 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించనున్న నేపథ్యాన 'రైతు నేస్తం'వీసీ కేంద్రాల ద్వారా ప్రత్యక్ష ప్రసారమవుతుందని చెప్పారు. ఈ సందర్భంగా మండలంలోని వీవీపాలెం, రఘునాథపాలెం, రాక్యాతండా రైతు వేదికల్లో సీఎం, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతు నేస్తం, రైతు భరోసా తదితర పథకాలపై రైతులతో సమావేశంకానుండగా.. రైతులు, ప్రజాప్రతినిధులు తప్పకుండా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

గెజిటెడ్ అధికారులకు ఇళ్లు ఇప్పించేలా కృషి



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాసరావు

ఖమ్మం సహకారనగర్: గెజిటెడ్ అధికారులకు ఇళ్లు ఇప్పించేలా కృషి చేస్తానని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం నగరంలోని టీఎన్జీఓస్ ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అసోసియేషన్ మ్యూచువల్ ఎయిడెడ్ హౌస్ బిల్డింగ్ కో ఆపరేటివ్ లిమిటెడ్ ఖమ్మం ఆధ్వర్యాన నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో టీఎన్జీఓ సభ్యులకు ఇళ్ల నిర్మాణం కోసం స్థలాలు ఇచ్చారని, ఆ సమయాన గెజిటెడ్ అధికారులకు హౌస్ బిల్డింగ్ సొసైటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజాపాలన ఏర్పడ్డాక సుప్రీంకోర్టు తీర్పు ఉండడంతో స్థలాలు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. ఈ క్రమంలోనే ఖమ్మంలోని పాన్నెకల్ రెవెన్యూలో ఉన్న రాజీవ్ స్వగృహ ప్లాట్లు గెజిటెడ్ ఉద్యోగాలకు ఇచ్చేలా చూడాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులను కోరినట్లు తెలిపారు. ఇప్పటి వరకు సభ్యత్వం తీసుకోని వారుంటే వెంటనే సభ్యత్వం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హౌస్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు కట్టా కిషోర్‌కుమార్, పి.విజయ్‌కుమార్, టీజీఓ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కస్తాల సత్యనారాయణ, మోదుగు వేలాద్రి, ట్రెజరర్ కొండపల్లి శేషు ప్రసాద్, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు, జిల్లా జేఏసీ చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి కొణిదన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మోదీతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం



మాట్లాడుతున్న సన్నె ఉదయ్‌ప్రతాప్

ఖమ్మంమామిళ్లగూడెం: తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రధాని మోదీతోనే సాధ్యమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మాజీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు సన్నె ఉదయ్‌ప్రతాప్ అన్నారు. ఆదివారం ఖమ్మం 3వ డివిజన్‌లో రాథోడ్ అధ్యక్షతన జరిగిన వికసిత్ భారత్ సమావేశంలో ఆయన మాట్లాడారు. గత పదకొండేళ్లుగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలే మార్గదర్శకంగా నిలుస్తున్నాయని, లక్షలాది మందికి ప్రత్యక్షంగా లబ్ధి చేకూర్చిన ఘనత బీజేపీ పాలనకే చెందుతుందన్నారు. కేంద్ర పథకాల వల్లే రాష్ట్రానికి అభివృద్ధి సాధ్యమైందని, గత, ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వాలు వాటిని సక్రమంగా అమలు చేయడంలో విఫలమయ్యాయని విమర్శించారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు కుమిలి శ్రీనివాస్, రామకృష్ణ, అంజయ్య, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ గెలుపునకు కృషి..

కామేపల్లి: బీజేపీతోనే అన్ని వర్గాలకు అభివృద్ధి సాధ్యమవుతుందని రాష్ట్ర గిరిజన మోర్చా అధికార ప్రతినిధి భూక్యా శ్రీనునాయక్ అన్నారు. ఆదివారం కామేపల్లిలో పార్టీ మండలాధ్యక్షుడు జర్పుల రామారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో ప్రధాని మోదీ పాలనలో అన్ని రాష్ట్రాల అభివృద్ధి బాటలు వేశారని, రానున్న ఎన్నికల్లో బీజేపీ అన్ని స్థానాల్లో విజయం సాధించేలా ప్రతీ కార్యకర్త కష్టపడి పని చేయాలన్నారు.

యోగా.. ఆరోగ్యానికి శ్రేయస్కరం



పెవిలియన్ గ్రౌండ్‌లో యోగా చేస్తున్న మహిళలు

ఖమ్మం స్పోర్ట్స్: ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన పాదం, వర్ధమాన్ యోగా సెంటర్ వారి సారథ్యంలో ఉచిత యోగా శిక్షణ ఆదివారం ప్రారంభమైంది. తొలుత యోగా నిపుణులు సంధ్యను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం వైద్యుడు సామినేని సీతయ్య, వాకర్స్ అసోసియేషన్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు రామనాథం, రాకం శ్యామ్ బాబులు మాట్లాడుతూ.. పెవిలియన్ గ్రౌండ్‌లో ప్రతి రోజూ ఉదయం 6 గంటల నుంచి 7 గంటల వరకు నిర్వహించే యోగా శిక్షణను నగరవాసులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మొదటి రోజు నడక సాధకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విజయ్‌కుమార్, మందా వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్, వెంకట్, భాస్కర్, పద్మ, సబిత, మమత పాల్గొన్నారు.



సర్దార్‌పటేల్ స్టేడియంలో..

నగరంలోని సర్దార్‌పటేల్ స్టేడియంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ అవగాహన కార్యక్రమంలో భాగంగా సిద్ధార్థ యోగ విద్యాలయం(టీఎన్జీవోస్ యోగా శాఖ) ఆధ్వర్యాన మాస్టర్ కోదండరావు యోగా శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్ధార్థ యోగా విద్యాలయం నిర్వాహకులు చేస్తున్న కృషిని రాష్ట్ర జేఏసీ సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు, టీఎన్జీఓ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కొనిదల శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు యర్రా రమేష్ అభినందించి యోగా శిక్షణ ప్రోగ్రామ్‌ను ఉద్యోగ సంఘాల కుటుంబాల్లోకి తీసుకెళ్లాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యోగా నిర్వాహకులు తన్నీరు వెంకన్న, విజయలక్ష్మి, కృష్ణమూర్తి, అప్పారావులు పాల్గొన్నారు.